తక్షణం విడుదల కోసం

# ప్రపంచ బ్యాంకు

సంప్రదించండి:ఢిల్లీలో :గీతాంజలీ ఛోప్రా (91 11) 2461-7241
ఇమెయిల్: gchopra@worldbank.org
వాషింగ్టన్‌లో:కరీనా మనస్సే (202) 473-1729
ఇమెయిల్: kmanasseh@worldbank.org

## భారత దేశం కోసం కొత్త వ్యూహాన్ని విడుదల చేసిన ప్రపంచ బ్యాంకు

వాషింగ్టన్, ఆగస్టు 26, 2004- భారత దేశం కోసం ప్రపంచ బ్యాంకు బృందం[1] తాజా వ్యూహం ప్రతి ఏడాది 3 బిలియన్ యుఎస్ డాలర్ల మేరకు రుణాన్ని పెంచే కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రపంచంలోని నిరుపేద పౌరులలో కొంత మందిపై అభివృద్ధి చర్యల ప్రభావాన్ని చెప్పుకోదగ్గ విధంగా పెంచడం ఈ వ్యూహం ఉద్దేశం.

బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల బోర్డు నేడు 2005-2008 సంవత్సరాలలో అమలు చేయాల్సిన వ్యూహాన్ని చర్చించింది. ఈ డాక్యుమెంట్ భారతదేశం తన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో సహాయపడేందుకు బ్యాంకు వ్యూహాత్మక వైఖరిని వివరించడమే కాక, అందించాల్సిన సహాయ స్థాయిని కుడా సూచించింది.

భారత దేశ ఆర్థిక వ్యవస్థ, దాని ఆర్థిక మరియు సామాజిక అవసరాల స్థాయితో పోలిస్తే ప్రపంచ బ్యాంకు వనరులు మితంగా ఉన్నాయి. రుణం, పరిజ్ఞానానికి సంబంధించిన వనరులతో పాటు బ్యాంకు వద్ద ఉన్న వివిధ వనరులను అనువుగా ఉపయోగించుకోవడం, ప్రపంచంలో నిరుపేద ప్రజలలో కొంతమంది జీవన నాణ్యతను మెరుగుపరిచేందుకు సహాయపడడం, సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలు (ఎండిజిలు) సాధించే స్థితికి చేరుకోవడం, దేశ వ్యూహం ముందున్న సవాళ్లు.

భారత దేశం ఇటీవలి సంవత్సరాలలో వేగవంతమైన అభివృద్ధిని సాధించింది. అది సాధించిన చెప్పుకోదగ్గ విజయాలు 1990లలో పేదరికం నుండి లక్షలాది మంది ప్రజలు బయటపడేందుకు సహాయపడ్డాయి. అయితే, వందకోట్ల మందికి పైగా జనాభా ఉన్న ఈ విశాలమైన దేశంలో ఇంకా ప్రపంచంలో నాలుగోవంతుకు పైగా ఉన్నారు. సగటు ఆదాయాలు ఎంతో తక్కువగా ఉన్నాయి. కొన్ని కీలకమైన సామాజిక సూచికల విషయంలో చాలా తక్కువ మెరుగుదల ఉన్నది. యవ్వనంలో ఉన్న

---

[1] ప్రపంచ బ్యాంకు బృందంలో అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంకు (ఐబిఆర్‌డి), అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (ఐడిఏ), అంతర్జాతీయ ఆర్థిక సంస్థ (ఐఎఫ్‌సి), బహుల పెట్టుబడుల హామీ సంస్థ (ఎంఐజిఏ) ఉన్నాయి."బ్యాంకు" అంటే ఐబిఆర్‌డి, ఐడిఏ గురించి ప్రస్తావించినట్లు అర్థం.

తల్లులు, అయిదు సంవత్సరాల మధ్య పిల్లలు జీవించే రేట్లు స్తంభించిపోయాయి.హెచ్ఐవి/ఎయిడ్స్ వేగంగా వ్యాపిస్తున్నది. దీని వల్ల దేశంలో రోజు రోజుకూ ఈ అంటువ్యాధి పెరిగే ప్రమాదం ఏర్పడింది. ప్రధానంగా, విద్య, ఆరోగ్యం, మహిళలు, ఇతర అణగారిన ప్రజల ఆర్థిక అవకాశాల విషయంలో చెప్పుకోదగ్గ వ్యత్యాసాలు కూడా కనపడుతున్నాయి. అంతేకాక భారత దేశంలోని రాష్ట్రాల మధ్య అగాధం పెరుగుతున్నది. దీని వల్ల పేదరికం భౌగోళికంగా కేంద్రీకృతం కావడం పెరిగిపోయింది.

"ఈ వ్యత్యాసాలను చూస్తే భారత దేశంలో రెండు ప్రపంచాలు ఒకే విధంగా ఉన్న దృశ్యం గోచరిస్తుంది" అని భారత దేశంలో ప్రపంచ బ్యాంకు కంట్రీ డైరెక్టర్ మైఖేల్ కార్టర్ అన్నారు. "ఒక ప్రపంచంలో ఆర్థిక సంస్కరణలు, సామాజిక మార్పులు పట్టును సాధించడం ప్రారంభించాయి. అభివృద్ధి ప్రజల జీవితాలపై ప్రభావం చూపించాయి. అవకాశాలు మెరుగుపడ్డాయి. మరో ప్రపంచంలో ప్రజలకు ప్రజా సేవలు, ఉపాధి అవకాశాలు, అద్భుతమైన అవకాశాలు దాదాపు పూర్తిగా అందకపోవడం కనిపిస్తుంది. ఈ రెండు భారతదేశాల మధ్య ఉన్న అగాధాన్ని పూరించడం అనేది దేశం నేడు ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాలు".

వ్యూహానికి సంబంధించిన ఈ డాక్యుమెంట్ భారత దేశంలో బ్యాంకు బృందం పని అధికంగా ఫలితాలపై కేంద్రీకరించేందుకు కట్టుబడేలా చేస్తుంది. ఎంపిక చేసుకున్న కార్యక్రమాలకే ఇది ప్రాధాన్యత నిస్తుంది. దీని వల్ల సహాయం అత్యంత అవసరమైన విధంగా, సమర్థవంతంగా ఉండగల కార్యకలాపాలకు వనరులను నిర్దేశించవచ్చు. పదునైన పరిజ్ఞాన సేవలకు కట్టుబాటు ఉండేలా చూడడం బ్యాంకు ఫలితాలను భారత దేశ పరిస్థితులకు వాస్తవంగా అన్వయించగలిగే మార్గాలలో తీర్చిదిద్దుతుంది.

ఈ వ్యూహం మూడు కార్యక్రమ ప్రాధాన్యతలను గుర్తించింది:

1. ప్రభుత్వ సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడడం.
2. ప్రజలు, సాధికారిక కమ్యూనిటీలలో పెట్టుబడులకు మద్దతునీయడం; మరియు
3. ప్రైవేట్ రంగ అభివృద్ధిని పెంపొందించడం.

ఈ ప్రాధాన్యతలకు అనుగుణంగా, బ్యాంకు కార్యక్రమాలను, రుణాన్ని ఈ క్రింది విభాగాలలో విస్తరిస్తారు.

- మౌలిక సదుపాయాలు: వేగవంతమైన అభివృద్ధి మరియు మెరుగైన సేవల పంపిణీని సాధించేందుకు- రహదారులు, రవాణా, విద్యుత్, నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం, నీటి పారుదల మరియు పట్టణాభివృద్ధి.
- మానవ అభివృద్ధి: విద్య, ఆరోగ్యం, సామాజిక పరిరక్షణ; మరియు
- గ్రామీణ జీవనోపాధి : కమ్యూనిటీ చోదక వైఖరులపై ప్రాధాన్యతతో.

ఎండిజిలను సాధించేందుకు అత్యంత కీలకమైన రంగాలలో జాతీయ కార్యక్రమాలను అమలుచేయడం కోసం సమానమైన ఏర్పాట్ల క్రింద ఇతర అభివృద్ధి భాగస్వాములతో పాటు కలిసి ఆర్థిక సహాయం చేసేందుకు మరింత ఎక్కువగా పూనుకోవడం ఒక ముఖ్యమైన మార్పు.

భారత దేశంలోని రాష్ట్రాల పట్ల అవలంబించే వైఖరిలో కూడా ముఖ్యమైన మార్పులు చేపట్టాలని కూడా దేశ వ్యూహం ప్రతిపాదిస్తున్నది. 1997 నుంచి సమగ్ర సంస్కరణలు చేపడుతున్న రాష్ట్రాలపై దృష్టి కేంద్రీకరిచడం బ్యాంకు బృందం వ్యూహంలో భాగం. ఉదాహరణకు గత వ్యూహం అవలంబించిన సమయంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్‌లపై దృష్టి ఉండేది. భారత దేశంలో వేగంగాను, మందకొడిగాను అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల మధ్య అగాధం పెరుగుతున్న రీత్యా ఈ వైఖరిలో కొన్ని మార్పులు అవసరమయ్యాయి. అవి ఇలా ఉన్నాయి:

- మొదట,భారత దేశంలోని అతి పెద్ద, నిరుపేద రాష్ట్రాలన్నీ వివిధ రకాల సంస్కరణలపై సంభాషణలో పాల్గొనాలని బ్యాంకు ఆశస్తుంది. ఈ విషయం పై భారత ప్రభుత్వం ఇతర భాగస్వాములతో సంప్రదింపులు జరుపుతుంది.
- రెండు, భారత దేశంలో పేదరికం అధికంగా ఉన్న నాలుగు రాష్ట్రాలు- బీహార్, జార్ఖండ్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్‌లతో బ్యాంకు ఒక ఉత్పాదక అభివృద్ధి సంబంధాన్ని ఏర్పరుచుకునేందుకు బ్యాంకు క్రియాశీలకంగా పనిచేస్తుంది.
- మూడు, ఎండిజిలను సాధించేందుకు మద్దతునిచ్చే ఉద్దేశంతో చేపట్టిన రాష్ట్ర స్థాయి సర్దుబాటు రుణ కార్యకలాపాలు కూడా బ్యాంకు కార్యక్రమంలో ముఖ్యమైన భాగంగా ఉంటాయి.
- నాలుగు, ప్రధాన రాష్ట్రాలపైనే కేంద్రీకరించేబదులు, ప్రతి రంగానికి ఉన్న మార్గదర్శక సూత్రాల ప్రాతిపదికగా పెట్టుబడి రుణాన్ని మరింత స్థూలంగా రాష్ట్రాలకు మళ్లిస్తారు. ఈ రాష్ట్రాలలో రంగాల వారీ నిర్దిష్టమైన పరిస్థితులను ఏర్పరిచేందుకు మార్గదర్శక సూత్రాలు ప్రయత్నిస్తాయి. ప్రాజెక్టు విజయానికి ఇది అవసరమని అనుభవం ద్వారా తెలిసింది.

2015 నాటికి పేదరికాన్ని సగానికి తగ్గించడం ఒక లక్ష్యంగా పెట్టుకున్న ఎండిజిలను ప్రపంచ వ్యాప్తంగా సాధించే కీలక మైన కాలంలోనే ఈ వ్యూహం అమలు అవుతున్నదని కార్టర్ పేర్కొన్నారు. ''ప్రపంచంలో నాలుగో వంతు పేదలు ఉన్న భారత దేశానికి ఉత్తమ స్థాయిలో అమలు అవుతున్న పరిజ్ఞానం, అభివృద్ధికి నిధులతో సహాయం అందించడం అనేది అంతర్జాతీయ పేదరికాన్ని తగ్గించేందుకు బ్యాంకు బృందం చేపట్టిన కార్యచరణలో కీలకమైనది.''

అంతర్జాతీయ ఆర్థిక సంస్థ (ఐఎఫ్‌సి) భారత దేశంలో ప్రైవేట్ రంగానికి ఈక్విటీ, రుణ సహాయం, హామీలు, సాంకేతిక సహాయాన్ని అందించడం కొనసాగిస్తుంది. వినూత్న నిర్మాణాలు అవసరమైన మౌలిక సదుపాయాలలో పెట్టుబడులను పెట్టడం, ప్రైవేట్ పెట్టుబడిదారులు పరిమిత ఆసక్తి ప్రదర్శించడం వల్ల ఒత్తిడి ఎదుర్కొంటున్న ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టడం

కూడా ఇందులో భాగం. మధ్యతరహా ఉత్పత్తి, వ్యవసాయ వ్యాపారం, దేశీయంగా, అంతర్జాతీయంగా కొత్త మార్కెట్‌లలో ప్రవేశి స్తున్న కంపెనీలు కూడా ఇందులో ఉన్నాయి.

కార్యక్రమ ప్రాధాన్యతలకు మెరుగైన విధంగా మద్దతు తెలిపేందుకు ప్రపంచ బ్యాంకు కోసం అంతర్జాతీయ పరిజ్ఞాన మద్దతు- విధాన సంభాషణ, విశ్లేషణ, సాంకేతిక సహాయం, సలహా సేవలపై తాజా దృష్టి కేంద్రీకరిస్తారు. జాతీయ ప్రయోజనాలకు సం బంధించి ఏర్పడుతున్న అంశాలపై అధికంగా విశ్లేషణాత్మక పని తో పాటు బ్యాంకు ద్వారా డిమాండ్ ఆధారిత ప్రతిస్పందనలను పటిష్టం చేయడం ఈ వ్యూహం ఉద్దేశం.

ఈ వ్యూహాన్ని దాదాపు సంవత్సరం నుంచీ రూపొందిస్తున్నారు. ఇది తయారవుతున్న క్రమంలో దానిపై ప్రభుత్వం, సం బంధిత మంత్రిత్వ శాఖలతో విస్తృత చర్చలు జరిగాయి. దశల వారీ సంప్రదింపుల క్రమం ద్వారా పౌర సమాజం, ప్రసార సాధ నాలు, ప్రైవేట్ రంగం నుండి బ్యాంకు సంవాద కర్తల నుండి సమాచారాన్ని కూడా సేకరించారు.

.

మరింత సమాచారం కోసం సందర్శించండి::
http://www.worldbank.org/indiastrategy